పౌష్టికాహార పక్షోత్సవం

అచ్చంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ అధికారులు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్‌కే జానీ, టీడీపీ మండల అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం పాల్గొన్నారు.







రాజీయే రాజమార్గం

● సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విజయ కుమార్‌రెడ్డి

సత్తెనపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాజీయే రాజమార్గమని, లోక్ అదాలత్‌లో ఇచ్చేతీర్పు అంతిమమని సీనియర్ సివిల్ జడ్జి విజయకుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో శనివారం ఎస్ఐలు, సీఐలు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మే 10న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులన్నీ రాజీ అయ్యేలా చూడాలన్నారు. స్టేషన్‌ల వారీగా పలు అంశాలపై మాట్లాడారు. సివిల్ జడ్జిలు కౌషిత్ హుస్సేన్, ప్రియదర్శిని, మహమ్మద్ గౌస్, ఏజీపీ షేక్ బాలీ సైదా పాల్గొన్నారు.

శాంతి మార్గమే క్రీస్తు ఆశయం: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి


మాచర్ల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రేమ, కరుణ, శాంతియుతమార్గాలలో మానవాళిని నడిపించేందుకు క్రీస్తు జన్మించారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని లూథరన్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన రన్ ఫర్ జీసస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. లూథరన్ చర్చి సంఘ కాపరులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలో క్రైస్తవ సంఘాల సమాఖ్య యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్త ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. పలువురు పాస్టర్లు, క్రైస్తవుల పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహనే వారోత్సవాల లక్ష్యం

దాచేపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు లిఫ్టులు ఉపయోగించకూడదని పల్నాడు జిల్లా డీఎఫ్‌వో(ఫైర్ సర్వీస్‌శాఖ) శ్రీధర్‌బాబు వివరించారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు వేడుకల్లో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, సిబ్బంది సేవలపై అవగాహన కల్పించటమే వారోత్సవాల ఉద్దేశం అన్నారు. ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, నరేంద్రరెడ్డి, సంజయ్‌కుమార్ సింగ్, రామకృష్ణ, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన

సత్తెనపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆస్పత్రులు, బహుళ అంతస్థుల భవనాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ఆ శాఖ అధికారి సుబ్బారావు అవగాహన కల్పించారు. నివారణ చర్యలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఆలా శ్రీనివాసరావు, సీహెచ్ సాగర్‌బాబు, మోహన్‌బాబు, నాగేశ్వరరావు, బాజ్జీ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

సత్తెనపల్లి మార్కెట్‌యార్డులో ఆదివారం జరగనున్న యార్డు నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార ఏర్పాట్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధికారులు, నేతలతో కలిసి శనివారం పరిశీలించారు. కన్నా వెంట జిల్లా వ్యవసాయ అధికారి మురళి, సీఐ నాగేశ్వరరావు, ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.



ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో అగ్నిప్రమాదాలపై అవగాహన, మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక శాఖాధికారి కె శ్రీనివాసరావు, డాక్టర్లు పున్నం నాగమల్లికార్జునరావు, దీపిక, సాయి నివేదన, వి.శ్రీనివాసనాయక్, అగ్నిమాపక సిబ్బంది రమణారావు, సుబ్బారావు, మణికంఠ, బాద్‌షా పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం శనివారం నాటికి 515.00 అడుగులు ఉంది. ఇది 140.31 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,350, మొత్తం ఔట్‌ఫ్లో 1,350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతల...

అచ్చంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 29.79 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 200 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 3,700 క్యూసెక్కులు, లీకుల ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

పాస్టర్స్ శాంతి ర్యాలీ

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పట్టణ పాస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని బెస్ట్ బేకరీ నుంచి ఆర్‌సీఎం చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాసిపోగు సాగర్‌బాబు, వివిధ సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

గుడిపూడిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర..

సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపూడిలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని 25 గ్రామాల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నంది గామ ఘన వ్యర్థాల కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఈవోపీఆర్‌డీ ఎ.శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ ఏ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ తొరటి తిరుపతయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



‘సుమతీ శతకం’ షూటింగ్ ప్రారంభం


క్లాప్ కొడుతున్న ఎంఎల్ఏ ప్రవీణ్, కొమ్మాలపాటి

అమరావతి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వైకుంఠపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో విజన్ మూవీ మేకర్స్ బ్యానర్ పేరుతో నిర్మాత కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మిస్తున్న రెండో చిత్రం సుమతీ శతకం సినిమా షూటింగ్ శనివారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో దర్శకుడు ఎన్. నాయుడు పాల్గొన్నారు.

యరపతినేనిని కలిసిన యార్డు చైర్మన్


ఎమ్మెల్యే యరపతినేనిని సన్మానిస్తున్న పిడుగురాళ్ల యార్డు చైర్మన్ వీరస్వామి, నాయకులు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తురకా వీరస్వామి శనివారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. యార్డు చైర్మన్ పదవి రైతులకు సేవలందించేందుకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కొమ్మినేని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలకు పరిష్కారం

రెంటచింతల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మేరి కనకం పేర్కొన్నారు. శనివారం మండల టీడీపీ నేతలు తహసీల్దారును ఘనంగా సత్కరించారు. మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఓరుగంటి ఇన్నారెడ్డి, అప్పయ్య ఉన్నారు.

రేపు ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

కారంపూడి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి సోమవారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ నయోమి తెలిపారు. ఉదయం 8:30 గంటల కల్లా రెండు ఫొటోలతో విద్యార్థులు హాజరు కావాలన్నారు. ఇంటర్ ప్రవేశానికి మే 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

జూట్ ఉత్పత్తులు ఉపయోగం


మాట్లాడుతున్న డాక్టర్ బి.బబిత

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులకు బదులు జూట్‌తో తయారు చేసిన సంచులను ఉపయోగిస్తే పర్యావరణ హాని జరగదని నాగార్జున యూనివర్సిటీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బబిత తెలిపారు. శనివారం కొండమోడులోని కేఎస్‌ఆర్ విద్యాసంస్థలలో గత నెల రోజులుగా జరిగిన ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ ముగింపు సభలో ఆమె మాట్లాడారు. సీఎస్‌ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మండూరు వెంకటరమణ, శిక్షకురాలు పి.దుర్గ, విద్యాసంస్థల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బి.మస్తాన్‌రావు పాల్గొన్నారు.

నేడు మంత్రి అచ్చన్నాయుడు పర్యటన

సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి):రాష్ట్రమంత్రి కింజారపు అచ్చన్నాయుడు ఆదివారం సత్తెనపల్లిలో పర్యటించనున్నారు.

నేడు ఎమ్మెల్యే యరపతినేని పర్యటన

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.
























జన్మదిన
శుభాకాంక్షలు
75th
BIRTH DAY
నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి
ప్రజాక్షేత్రంలో మడం తిప్పని పోరాట యోధుడు,
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,
భవిష్యత్ తరాలకు భరోసానిచ్చే గొప్ప నాయకుడు,
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ....
యరపతినేని శ్రీనివాసరావు
గురజాల శాసనసభ్యులు


సూర్యలంక సముద్రతీరంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నడిచే రిసార్టు

SUNDAY SPECIAL

రిసార్టులకే.. ఓటు

- వేడుక ఏదైనా వేదికలివే
- తీరంలో వారంత వినోదాలు
- ప్రత్యేక ప్యాకేజీలతో ఆహ్వానాలు
- పర్యాటకుల సందడితో బీచ్ కళకల

స్థానికంగానే.. స్థానికులు

గతంలో రిసార్టులు బుక్ చేసుకునే వారిలో దూర ప్రాంతాలకు చెందినవారే అధికంగా ఉండే వారు. గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన వారితో పాటు బాపట్లకు చెందిన వారు ఆటవిడుపుగా సెలవు రోజు ఉదయం తీర ప్రాంతానికి వచ్చి సాయంత్రానికి తిరుగుబాట పట్టేవారు. కానీ ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లావాసులతో పాటు బాపట్లలో నివాసం ఉండే వారు కూడా వారాంతాల్లో రిసార్టులు బుక్ చేసుకుని తీరంలో సేదతీరుతు న్నారు. బిజీ లైఫ్‌లో రోజుల తరబడి టూర్స్ అంటే కష్టం. అందుకే అభిరుచులు మారుతున్నాయి. ఉన్న చోటే ఆటవిడుపు వెదుక్కుంటున్నారు.


పాండురంగాపురంలోని ఓ ప్రైవేటు రిసార్టులో స్విమ్మింగ్ పూల్ సదుపాయం


పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

గణనీయంగా పెరిగారు

వీకెండ్స్‌ను ఎంజాయ్ చేసే వారి సంఖ్య గతంతో పోలిస్తే గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీగా పెరిగింది. తీర ప్రాంతమే కాకుండా ఆధ్యాత్మిక క్షేత్రమో లేక సినిమానో ఇదీ కాదంటే ఓ మంచి రెస్టారెంట్లో కుటుంబంతో కలిసి భోజనం చేయడానికో వారాంతాలను వేదికగా చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఓ సర్వే వివరించిన వివరాల ప్రకారం రెండేళ్ల క్రితం వరకు వారాంతాల్లో ఆటవిడుపు అంటే ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు సినిమానే ఉండేదని, కానీ ప్రస్తుతం నాలుగు నుంచి ఐదు ఆప్షన్లు పెట్టుకుని ఎంచుకుంటున్నారని తేల్చింది. అంతే కాకుండా వారాంతాల్లో ఎంజాయ్ చేసే కుంటుంబాల సంఖ్య గతంలో జిల్లా వ్యాప్తంగా మహా అయితే రెండు వేల వరకు ఉండేదని అది ప్రస్తుతం పదివేల వరకు చేరిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

పుట్టిన రోజు వేడుకలు.. పెళ్లి రోజు సంతోషాలు.. ఇతర కుటుంబ సంతోషాలు.. ఉద్యోగులు, స్నేహితుల సామూహిక సంబరాలు.. ఇలా కార్యక్రమాలు ఏవైనా చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అన్ని వర్గాలు రిసార్టుల బాట పడుతున్నారు. మధ్య తరగతి వర్గాలు గతంలో ఇంట్లోనో లేదంటే ఫంక్షన్ హాల్‌లోనో వేడుకలు జరుపుకునే వారు. ఉన్నత వర్గాలు సుదూర ప్రాంతాలకు వెళ్లి సంబరాలు చేసుకునేవారు. అయితే ప్రయాణ సమయం.. దూరాభారం.. తదితరాల కారణంగా సమీప ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలకే పలువురు జై కొడుతున్నారు. దీంతో బాపట్ల జిల్లా పరిధిలోని తీర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో తీరప్రాంత అందాలను ఆస్వాదిస్తూ.. రణగొణ ధ్వనులకు.. దూరంగా వేడుకలను జరుపుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. తీరప్రాంతంలోని సూర్యలంక, రామాపురం, పాండురంగాపురం, ఓడరేవు, చీరాల వరకు పెద్ద సంఖ్యలో వెలిసిన రిసార్టులు వినూత్నంగా ఆటవిడుపు కోరుకునే వారికి ఆహ్వానాలు పలుకుతున్నాయి.


సూర్యలంక తీరంలో పర్యాటకుల సందడి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అభిరుచులు మారుతున్నాయి.. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆస్వాదించే పర్యాటక అందాల కన్నా సమీపంలో ఉన్న తీర ప్రాంతమే ముద్దుగా కనబడుతోంది. పుట్టినరోజు, పెళ్లి రోజు సంబరం ఏదైనా సెలవు మాత్రం తీర ప్రాంత రిసార్టులే. లక్షలు ఖర్చుపెట్టి సుదూర ప్రాంతాలకు వెళ్లే కన్నా దగ్గరలో ఉన్న బీచ్ అందాలను చూడడానికే అధికశాతం మంది మొగ్గుచూపుతున్నారు. వివిధ పనుల కోసం రాజధాని అమరావతి బాట పట్టేవారు కూడా ఒక ట్రెండు రోజులు బస చేయాలంటే తీర ప్రాం తంలోని రిసార్టులనే వేదిక చేసుకుం టున్నారు. గతంలో హైదరాబాద్, బెంగళూరు లాంటి ప్రాంతాల నుంచే పర్యాటకుల తాకిడి అధికంగా ఉండేది. కానీ స్థానికంగా ఉండే ప్రజల అభిరుచులు, ఆలోచనా ధోరణి కూడా మారి దగ్గరలో ఉండే పర్యాటక అందాలు చూడడానికే వీరు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో గతంలో ఎప్పుడూ లేని విధంగా వారాంతాల్లో రిసార్టుల్లో గదులు దొరకడమే గగనంగా మారింది. మామూలు రోజుల్లో కంటే శని, ఆదివారాల్లో గదుల టారిఫ్‌లను అమాంతం పెంచి నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. మామూలు రోజుల్లో బాపట్ల, చీరాల తీర ప్రాంతాల్లో రూ.2,000కు కూడా గది దొరుకుతుంది. కానీ వారాంతాల్లో 3,000 నుంచి సౌకర్యాలను బట్టి 15,000 వరకు రిసార్టుల్లో గదుల ధర ఉంటుంది. శని, ఆదివారాల్లో రిసార్టుల్లో బస చేసే వారి సంఖ్య 5,000 మంది నుంచి 6,000 వరకు ఉంటుంది. పర్యాటక శాఖ ప్రాథమికంగా చేపట్టిన సర్వేలోనే వారాంతాల్లో రిసార్టుల్లో ఉండే వారి సంఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా వాసుల 30 శాతంగా ఉంటే బయటి వారిది 70 శాతంగా ఉంది. ఈ గణాంకాలే మారుతున్న ఆలోచనా ధోరణులకు అద్దం పడుతున్నాయి. తీర ప్రాంతాల్లో రిసార్టుల సంఖ్యే దాదాపు 55 వరకు ఉన్నాయి. గతంలో అయితే రిసార్టుల్లో ఉండే వారిలో 90 శాతం బయటి ప్రాంతాల నుంచి అంటే హైదరాబాద్, బెంగళూరు వాసులే ఉండేవారు. కానీ ఇప్పుడు రిసార్టుల్లోని పర్యాటకుల రికార్డులను పరిశీలిస్తే 30 శాతం మంది బీచ్‌లకు పది నుంచి 70 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉండేవారే ఉండడం గమనార్హం. ఇక తీర ప్రాంతంలో ఫొటోషూట్‌లు, షార్ట్ ఫిల్మ్‌ల చిత్రీకరణలకు వచ్చే వారి సంఖ్య కూడా ఇటీవల పెరుగుతోంది. దీంతో రిసార్టులు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి.

బడ్జెట్ ధరల్లో ధూంధాంగా..

పుట్టినరోజు, పెళ్లి రోజు లేదా మరింకేదైన సంబరం కావచ్చు బడ్జెట్ ధరలోనే రిసార్టులు ఆహ్వానం పలుకుతున్నాయి. ఇంటి దగ్గరో లేక మండపాలు, ఫంక్షన్ హాల్లో అయితే పెద్ద సంఖ్యలో అతిథులను పిలవడంతో పాటు ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. ఈ విధానానికి స్వస్తి పలికి కుటుంబ సభ్యులతో పాటు ఆప్తులనుకున్న కొందరితో వేడుకను ధూంధాంగా జరుపుకుంటున్నారు. ఇలాంటి వేడుకల కోసం రిసార్టులు ప్రత్యేక (మిగతా 10వ పేజీలో)


సూర్యలంక బీచ్‌లో పర్యాటకులు సేద తీరడానికి ఏర్పాటు చేసిన బల్లలు

వారాంతాల్లో.. అన్ని వర్గాలు

గతంలో రిసార్టుల్లో వీకెండ్ ఎంజాయ్ అనేది ఓ సెక్షన్ ప్రజలకే పరిమితమయ్యేది. అదికూడా సాఫ్ట్‌వేర్ కొలువుల్లో స్థిరపడినవారే ఈ తరహా ఆటవిడుపునకు ప్రాధాన్యమిస్తారనే ప్రచారం ఉంది. కానీ ప్రజల ఆర్థిక పరిస్థితులు గతంతో పోల్చుకుంటే మెరుగయ్యాయి. కొలువులంటే సాఫ్ట్‌వేర్ కాదు ఇంకా ఎన్నో వినూత్న స్టార్టప్స్ స్థానికంగానే ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో వారాంతాల్లో వారి గమ్యస్థానం కూడా తీర ప్రాంత రిసార్టులే అవుతున్నాయి. వ్యవసాయ కుటుంబాలు కూడా శని, ఆది వారాల్లో ఆటవిడుపునకు కేటాయించే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధిక శాతం కుటుంబాలు సేద్యం మీద ఆధారపడినవే. వారి పిల్లల్లో చాలా వరకు మంచి కొలువుల్లో రాణిస్తున్నారు. విదేశాలతో పాటు మనదేశంలోని మెట్రోపాలిటన్ సిటీల్లో స్థిరపడ్డారు. వారు ఆన్‌లైన్‌లో తీరంలోని రిసార్టు బుక్ చేసి తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను రిసార్టుల బాట పట్టిస్తున్న వారి సంఖ్య ఇటీవల పెరిగింది.

ఈ-వ్యర్థాలతో.. ముప్పే

- రీ సైక్లింగ్ జరగకపోతే అనర్థం
- ప్రజల భాగస్వామ్యంతోనే సత్ఫలితాలు
- స్వచ్ఛాంధ్రకు మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన
- ఈ-వ్యర్థాల చెక్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): 'నేటితరంలో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్నారు. ఈ-వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నది. భవిష్యత్తులో ఈ-వ్యర్థాలతో పెను ప్రమాదం పొంచి ఉంది. వీటి రీ సైక్లింగ్ సరైన విధానంలో జరగకపోతే మరింత అనర్థం..' అని రాష్ట్ర


ర్యాలీలో పాల్గొన్న ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్రాలో భాగంగా ఈ-వ్యర్థాల నిర్వహణపై గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో మొక్కలు నాటి, నగరంలో ఈ వ్యర్థాల సేకరణ వాహనాన్ని ప్రారంభించి, సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో సంతకం చేశారు. అనంతరం వ్యర్థాల నిర్వహణపై ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, ఆర్‌ఈఎస్‌ఆర్‌ఆర్ సంస్థ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఫొటో ఎగ్జిబిషన్, జీఎంసీ ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రం, వివిధ విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను విజయనంద్ పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సరైన పద్ధతిలో ఈ-వ్యర్థాలు రీసైక్లింగ్ జరగకపోవడంతో భూ, నీటి కాలుష్యాలు పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ-వ్యర్థాల నిర్వహణపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ నెల స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఈ-చెక్ అంశంపై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కే పట్టాభిరామ్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వ్యర్థాలను సరైన పద్ధతిలో రీ సైక్లింగ్ ద్వారానే పర్యావరణాన్ని కాపాడగలమన్నారు. 2019-24లో అప్పటి ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వ్యర్థాలకు డబ్బు అందిస్తుం దన్నారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాల కంపెనీలు బాధ్యతగా ఈ-వేస్ట్ ను రీ సైక్లింగ్ చేసేలా ఈపీఆర్ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లోని ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాల్లో ఈ-వ్యర్థాలను ఇస్తే ఏజెన్సీలు నగదు ఇస్తాయన్నారు. జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ-వ్యర్థాల సేకరణ నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇందుకు ప్రత్యేకంగా మూడు వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. ఇన్‌చార్జి మేయర్ షేక్ సజీలా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛంధ్ర సాకరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గల్లా మాధవి, జేసీ భార్గవతేజ, డీఆర్వో ఖాజావలి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నజీమ్‌బేగం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మి, డ్వామా పీడీ శంకర్, డీపీవో సాయికుమార్, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, ఆర్డీవో శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ నాగలక్ష్మీ, జేసీ భార్గవ్‌తేజ, ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు

మెయిన్స్‌లో.. మెరిశారు

- జేఈఈలో సత్తాచాటిన ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యార్థులు
- నూరుశాతం పర్సంటైల్‌తో గుంటూరు విద్యార్థిని సాయిమనోజ్ఞకు 18వ ర్యాంకు


18, 52 ర్యాంకులు సాధించిన సాయిమనోజ్ఞ, సాయి షణ్ముఖరెడ్డిలను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు(విద్య), మంగళగిరి సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యారంగానికి ఖిల్లాగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్‌లో మరోసారి సత్తాచాటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. గుంటూరుకి చెందిన గుత్తికొండ సాయి మనోజ్ఞ నూరుశాతం పర్సం టైల్‌తో జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 18వ ర్యాంకు కైవసం చేసుకుం ది. ఏపీ నుంచి బాలికల విభాగంలో నూరుశాతం పర్సంటైల్ సాధించిన ఏకైక విద్యార్థినిగా సాయి మనోజ్ఞ నిలిచారు. అదే విధంగా నరసరావుపేటకు చెందిన కే సాయిషణ్ముఖ రెడ్డి ఓపెన్ కేట గిరిలో 52వ ర్యాంకు సాధించాడు. ఈడబ్ల్యూఎస్‌లో పి.లక్ష్మీనారాయణ 11వ ర్యాంకు, రిజర్వు కేటగిరిలో డి.సుభాష్ 8వ ర్యాంకు, కే యశ్వంత్ 13వ ర్యాంకు, కే పార్థసారధి 20వ ర్యాంకు, డీ జశ్వంత్‌బాలాజి 22వ ర్యాంకు, సీహెచ్ దివ్యశ్రీ 31వ ర్యాంకు, ఎన్ ఆకాష్ 32వ ర్యాంకు, షేక్ అబ్దుర్ రహీమ్ 40వ ర్యాంకు, ఎస్ వెంకటసాయిచక్రి 48వ ర్యాంకు, కేఎస్ సాయిరెడ్డి 52వ ర్యాంకు, జీ రాధాశ్యామ్ 52వ ర్యాం కు, టీ విక్రమ్‌లెవి 57వ ర్యాంకు, సీహెచ్ మణికంఠ 64వ ర్యాంకు, కే సాహిత్ 71వ ర్యాంకులు సాధించి మరోసారి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటారు. మంగళగిరిలోని పీఎం ఏవై ఎన్టీఆర్ నగర్ టిడ్కో సముదాయానికి చెందిన మట్టా జయపాల్ 56వ ర్యాంకు సాధించాడు.


మట్టా జయపాల్


యానిమేషన్ మాయ

- రూ.250 కోట్ల వరకు కుచ్చుటోపీ
- నరసరావుపేటలో వెలుగుచూసిన మరో మోసం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్థిక నేరాలకు అడ్డగా మారింది. వరుసగా ఆర్థిక నేరాలు వెలుగు చూస్తున్నాయి. సాయి సాధన చిట్ ఫండ్ ఘటన కొల్కికి రాక మునుపే మరో మోసం వెలుగుచూసింది. తాజాగా వెలుగుచూసిన యానిమేషన్ మాయలో నరసరావుపేటకు చెందిన పలువురు వ్యాపారులు చిక్కుకుని నష్టపోయారు. రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు మోసపోయినట్లు ప్రచారం జరుగుతోంది. విజయవాడ కేంద్రంగా యానిమేషన్ డెవలపర్ మాటున ఓ వ్యక్తి సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి సాఫ్ట్‌వేర్ అందజేస్తున్నామని, తమ కంపెనీ పెద్ద ఎత్తున లాభాలను ఆర్జిస్తున్నదని పెట్టుబడులు పెట్టాలని ప్రచారం చేసుకున్నాడు. ఈ క్రమంలో తొలుత నరసరావుపేటలో ఒకరిద్దరి నుంచి పెట్టుబడులను తీసుకుని ఏడాదిలోనే వారికి లాభాలను ఇచ్చాడు. వీరిని ప్రచారకర్తలుగా వాడుకుని పలువురి నుంచి పెట్టుడులు స్వీకరించాడు. అత్యాసకు పోయిన పలువురు రూ.కోటి నుంచి పది కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. రూ.250 కోట్లకు పైగా పెట్టుబడుల రూపంలో వసూలు చేసి బోర్డు తిప్పేశాడు. సదరు వ్యక్తి విజయవాడ నుంచి పరారైనట్లు బాధితులు చెబుతున్నారు. అతడి కోసం బాధితులు గాలిస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదులు ఇచ్చేందుకు బాధితులు సిద్ధమవుతున్నారు. నరసరావుపేటలో ఇదే అతి పెద్ద ఆర్థిక నేరంగా చెబుతున్నారు. కొందరు అప్పులు తెచ్చి మరీ ఆ సంస్థలో పెట్టుబడి పెట్టారని తెలిసింది. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో ఓ వ్యాపారి తన స్థిరాస్తిని విక్రయించి అప్పులు తీరుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోర్డు తిప్పేసిన సంస్థలో పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. ఇరు సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులే అధికంగా నష్టపోయినట్లు ప్రచారం జరుగుతోంది.

నరసరావుపేటలో వరుస మోసాలు

నరసరావుపేటలో రెండేళ్లుగా వరుస ఆర్థిక మోసాలు వెలుగు చూస్తున్నాయి. సాయి సాధన చిట్ ఫండ్ సంస్థ మోసం కేసును సీఐడీ దర్యాప్తు చేస్తుంది. అరండల్‌పేటలోని ఓ వ్యాపారి రూ.100 కోట్లకు, మరో మెడికల్ వ్యాపారి సుమారు రూ.30 కోట్లకు, సిరి చిట్‌ఫండ్ సంస్థ భాగస్వాముల్లో ముగ్గురు ఖాతాదారులను మోసగించారు. ఓ ఉద్యోగి కూడా సమారు ఏడు కోట్లు అప్పు చేసి కొంత మొత్తం ఇచ్చి సరిపెట్టినట్లు బాధితులు తెలిపారు. కండ్లకుంటకు చెందిన మరో వ్యాపారి కూడా తీసుకున్న మొత్తంలో కొంత చెల్లించి మిన్నకున్నట్లు బాధితులు తెలిపారు. ఇలా పలువురు ఆర్థిక నేరగాళ్ల చేతుల్లో చిక్కి మదుపరులు దారుణంగా నష్టపోయారు. నరసరావుపేట కేంద్రంగానే ఆర్థిక నేరాలు పెద్దఎత్తున జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకుండా మిన్నకుంటున్నారన్న విమర్శలున్నాయి.



ఆగని అకృత్యాలు

● టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడి
● పరామర్శించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నేతల అకృత్యాలు ఆగడం లేదు. టీడీపీ నేతలపై దాడులు చేస్తూ విచక్షణా రహితంగా గాయపరుస్తున్నారు. పాత కక్షల నేపథ్యంలో టీడీపీ నేతలపై వైసీపీ మూకలు దాడి చేసి గాయపరిచిన ఘటన మాచర్ల మండలం జమ్మలమడకలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. 2023లో జమ్మలమడక గ్రామానికి చెందిన టీడీపీ నేత జలసూత్రపు శ్రీకాంత్‌పై వైసీపీ మూకలు ఇంటి స్థలం విషయంలో ఘర్షణకు దిగి దాడి చేశాయి. ఇటీవల గ్రామంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో కక్ష పెంచుకున్న వైసీపీ మూకలు టీడీపీ నేతలు జలసూత్రపు శ్రీకాంత్, పవన్ గృహాలకు వెళ్లి కర్రలు, గొడ్డళ్లతో విచక్షణారహితంగా దాడి చేశాయి. అడ్డుకోబోయిన శ్రీకాంత్ మేనమామ, టీడీపీ నేత మన్నెకుంట నరసింహపై కూడా దాడి చేశారు. తీవ్రంగా గాయాలపాలైన శ్రీకాంత్, పవన్, నరసింహరావును పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గాయపడిన టీడీపీ నేతలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రక్తపాతం ఇంకెంతకాలం పిన్నెల్లి..?

'పచ్చని పల్లెల్లో ఇంకెంతకాలం రక్తపాతం సృష్టిస్తావు పిన్నెల్లి.' అంటూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న జమ్మలమడక టీడీపీ నేతలను శనివారం ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కొంత కాలంగా వైసీపీ మూకలు టీడీపీ నేతలు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయని అది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఐదేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైలులో ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వైసీపీ నేతలు, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధిని ఓర్వలేకనే ఇటువంటి దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు చేస్తే సహించేది స్పష్టం చేశారు. దాడుల వెనుక ఎంతటి వారున్నా చట్టపరంగా శిక్షపడేలా చూస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. టీడీపీ నేతల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ కేపీ చారిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. టీడీపీ మండలాధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఉన్నారు.

మల్టీ టాలెంటెడ్ మోసగాడు

● ప్రభుత్వ ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు టోకరా
● సగం ధరలకే బంగారం, స్థలాలంటూ మోసం
● రూ.1.50 కోట్ల వరకు కొల్లగొట్టిన కేటుగాడు
● నిందితుడి అరెస్ట్, ఫేక్ స్టాంపులు, ల్యాప్‌ట్యాప్‌లు సీజ్

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులు పూర్తి చేసిన నిద్యోగులు, వారి కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి, ఏపీ సచివాలయం, న్యాయస్థానాలు, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలిప్పిస్తామని రూ.కోట్లల్లో వసూలు చేసి కుచ్చుటోపి పెట్టిన ఉదంతం తెనాలిలో వెలుగు చూసింది. బాధితుడు ఆళ్లమూడి శివప్రసాద్ త్రీటౌ న్ పోలీసులను ఆశ్రయించడంతో దర్యాప్తుల్లో దిమ్మతిరిగే వాస్తవాలు బయటపడ్డాయి. ఈ మేరకు నిందుతుడిని, అతడు వినియోగించిన ఎలక్ట్రానిక్స్ వస్తువులతో త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. తెనాలి చెంచుపేటలోని అమరావతి ప్లాట్స్‌కు చెందిన ఆరెమండ తేజకృష్ణ కమల్ బీటెక్ పూర్తిచేశాడు. ఈజీ మనీ కోసం ఉద్యోగాలు, స్థలాలు, బంగారం పేరిట మోసాలకు తెరలేపాడు. తొలుత తాను ఏపీ సెక్రటేరియట్‌లో ఏఎస్‌వోగా పనిచేస్తున్నాని బంధువులకు, ఇతరులకు చెప్పి పరిచయాలు పెంచుకున్నాడు. అయా ఇళ్లల్లో ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నవారితో చనువుగా ఉంటూ.. తన పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. తన మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగులకు పలు ఉద్యోగాలకు రూ.1.5 లక్షలు, రూ.2.5 లక్షలు, రూ.4.5 లక్షలు వంతున ఖర్చు అవుతుందని చెప్పాడు. రూ. లక్ష జీతం వచ్చె ప్రభుత్వ ఉద్యోగాలంటూ చెప్పడంతో.. బాధితులు తల్లిదండ్రులను ఒప్పించి, నగదును తేజకృష్ణకు ముట్టజెప్పారు. తొలుత 30 నుంచి 50 రోజుల్లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అంటూ తాను రూపొందించిన ఫేక్ వెబ్ సైట్‌లో అభ్యర్థుల వివరాలు నమోదు చేసి, ఓటీపీ కూడా పంపడంతో నిజమేనని బాధిత నిరుద్యోగుల నమ్మకం పెంచుకున్నారు. రోజులు గడుస్తున్నా కాల్ లెటర్ రాకపోవడంతో తేజకృష్ణను వారు ప్రశ్నించారు. వారం పది రోజుల్లో వస్తుందంటూ సమాధానం తను సమాధానం ఇస్తూ వచ్చాడు. బాధితుల ఒత్తిడి పెరగడంతో ఫేక్ కాల్ లెటర్‌ను తానే సృష్టించి పంపాడు. ఆ లెటర్లు అందుకున్న బాధితులు మంచి ఉద్యోగం వచ్చిందన్న ఆనందంతో తమ స్నేహితులు, బంధువులకు చెప్పారు. వారు కూడా నగదు చెల్లిస్తామని.. ఉద్యోగం కావాలని కోరడంతో పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశాడు. ఇవేకాక రూ.కోట్లు విలువ చేసే స్థలాలను రూ. 40 లక్షలు రూ. 50 లక్షలకే ఇప్పిస్తానంటూ నమ్మబలికి ఫేక్ డాక్యుమెంట్లతో మోసాలకు పాల్పడ్డాడు. అంతటితో ఆగక బంగారం తక్కువ ధరకే ఇప్పిస్తానంటూ పలువురు మహిళల వద్ద రూ.లక్షల్లో వసూలు చేసి మోసం చేశాడు. ఇలా దాదాపుగా రూ. ఒక కోటి 50 లక్షలు పైనే కొళ్లగొట్టినట్లు సీఐ కే సు వివరాలు వెల్లడించారు. ఆ డబ్బుతో నిందితుడు ఇల్లు కట్టుకుని, అప్పులను తీర్చుకుంటూ జల్సాగా జీవితం సాగిస్తున్నాడు. నిందుతుడిపై అనుమానం వచ్చిన బాధితులు సెక్రటేరియట్‌లో ఇతని ఉద్యో గంపై ఆరా తీసి వాస్తవాలు తెలుసుకుని, తాము మోసపోయామని గ్రహించారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో.. దర్యాప్తు చేప ట్టి శనివారం నిందుతుడిని ఇంట్లో ఉండగా అరెస్ట్ చేరసినట్లు సీఐ రమేష్ బాబు వివరించారు.నిందితుడి వద్దసీజ్ చేసిన వస్తువులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐ, ఎస్సైలు, ఇతర సిబ్బందిని ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ జనార్దనరావు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సైలు ప్రకాష్‌రావు, కరిముల్లా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేష్‌బాబు

సివిల్ సర్వీస్ హబ్‌గా అమరావతి

తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఎండీ దుర్గాప్రసాద్

పెదకాకాని, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అమరావతిని సివిల్ సర్వీస్ హబ్‌గా మార్చాలనే ఏకైక లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమన్వయంతో తక్షశిల ఐఏఎస్ అకాడమీ కృషి చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ లక్ష్యసాధనలో భాగంగానే రెండు రోజుల జాతీయ సదస్సును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే చక్రవర్తి మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్ కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఏఎన్‌యూలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బీఏ,ఎంఏ పబ్లిక్ పాలసీ అత్యద్భుతంగా ఉందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని, పోటీ పరీక్షలలో తగిన మెలకువలతో ముందుకు సాగాలన్నారు. మరో ప్రత్యేక అతిథి రాష్ట్ర పూర్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వీఎన్ విష్ణు మాట్లాడుతూ విద్యార్థులకు దేశంలోని ఎన్నికల విధానంపై సుదీర్ఘ ఉపన్యాసం అందించారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సేవలు మరింత విస్తృతం అవ్వాలని, బిఏ పబ్లిక్ పాలసీ వంటి కోర్సులను సివిల్స్‌కు అనుగుణంగా వర్సిటీలో ఏర్పాటు చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ఆచార్య బట్టు నాగరాజు సంచాలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ కంచర్ల గంగాధరరావు, రిజిస్ట్రార్ జీ సింహాచలం, విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఇన్‌చార్జి వీసీ గంగాధరరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి విష్ణు తదితరులు

రిసార్టులకే ఓటు

(5వ పేజీ తరువాయి)

ప్యాకేజీతో ఆకర్షిస్తున్నాయి. రిసార్టు అద్దె కాకుండా ప్రత్యేకంగా వీటి కోసం చార్జ్ చేస్తున్నారు. ఈ ప్యాకేజీ రేటు అతిథుల సంఖ్యను బట్టి రూ.25,000 నుంచి రూ.5,00,000 వరకు ఉంది. చివరి మూడు నెలల్లో రిసార్టులు వేదికగా బాపట్ల, చీరాల ప్రాంతాలలో దాదాపు 400 మినీ ఫంక్షన్లు జరగ్గా అధికశాతం రూ.50,000 నుంచి లక్షలోపు ఉన్న ప్యాకేజీలు కావడం గమనార్హం. వారిచ్చే ప్యాకేజీలోనివి కాకుండా అదనంగా అలంకరణలు, ఫుడ్‌మెనూ మార్చుకోవాలంటే మరింత ఖర్చు పెట్టాల్సిందే. ఇలా జరిగే మినీ వేడుకల్లో దాదాపు సగం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వారివే కావడం గమనార్హం. తీర ప్రాంతంలో రిసార్టులు అంటే గతంలో గదుల వరకే పరిమితమయ్యేవి. కానీ ఇప్పుడు పిల్లలకు ఆట వస్తువులు మొదలుకుని స్విమ్మింగ్ పూల్ సౌకర్యం ఎన్నో అధునాతన సదుపాయాలు అక్కడ అందుబాటులోకి వచ్చాయి. గదుల ఆక్యుపెన్సీ ఇద్దరి నుంచి ముగ్గురి వరకే ఉంటుంది. కానీ పదిహేను మంది వరకు ఒకే చోట సేదతీరేలా హాల్ లాంటి గదులను కూడా తీర ప్రాంతంలో అందుబాటులోకి తెస్తున్నారు. ముఖ్యంగా పిల్లల కోసం పిల్లల పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. ఓ మినీ ఎగ్జిబిషన్‌ను తలపించేలా అవి ఉంటున్నాయి.

రైలు కింద పడి యువకుడు మృతి

దాచేపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : రైలు కింద పడి యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం నడికూడి రైల్వే జంక్షన్ సమీపం లో బీ క్యాబిన్ వైపు జరిగింది. యువకుడుని దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారంకు చెందిన రాజశేఖర్(22)గా గుర్తించారు. మృతదేహాన్ని జీఆర్‌పీ పోలీసులు గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


రాజశేఖర్ (ఫైల్)

1 నుంచి వేసవి కళా పరిచయ శిక్షణ శిబిరం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని సంపత్‌నగర్, శ్రీరామ నామ క్షేత్రంలో శ్రీ సద్గురు కళా నిలయం ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి కళా పరిచయ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బసవరాజు జయశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో కూచిపూడి నృత్యం, సంగీతం (గాత్రం), భగవద్గీత, చిత్రలేఖనం అంశాలపై శిక్షణ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల్గిన వారు ఈనెల 20 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 98857 90042, 70938 78358 అనే నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

కోడె దూడకు ఆపరేషన్ విజయవంతం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరం లోని ఏటుకూరు రోడ్డులో ప్రమాదంలో గాయపడి విలవిలాడుతున్న కోడె దూడను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జీ రామకృష్ణ ప్రసాద్ అధికారులను అప్రమత్తం చేసి పాలీ క్లినిక్‌లో చేర్పించిన విషయం విదితమే. ఈ ఘటన ఈ నెల 14వ తేదీన జరిగింది. ఆ కోడెకు ఎడ మకాలు విరిగి పోవటంతో పాలీ క్లినిక్‌లోని సర్జన్ ఎల్ నాగేశ్వర రావు శస్త్ర చికిత్స నిర్వహించారు. కోడె కాలి ఎముక ముక్కలుగా విరగటంతో రాడ్స్ వేశారు. ఆపరేషన్ ప్రక్రియను జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి ఓ నరసింహారావు, డిప్యూటీ డైరెక్టర్ రత్న జ్యోతి దగ్గర ఉండి పర్యవేక్షిం చారు. కోడె కాలికి రాడ్స్ వేయటం విజయవంతంగా ముగిసిందని సర్జన్ లక్కింశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం కోడెను గుంటూరు పాలీ క్లినిక్‌లోని ఇన్ పేషంట్ వార్డ్‌లో ఉంచి వైద్యసేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.


కోడె దూడ కాలికి ఆపరేషన్ చేసి రాడ్స్ వేసిన దృశ్యం

జేఈఈ ర్యాంకర్స్‌తో భాష్యంలో సంబరాలు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో భాష్యం విద్యాసంస్థల్లో శనివారం సంబరాలు నిర్వహించారు. భారీ స్థాయిలో బాణసంచాపేల్చి వేడుకలు నిర్వహించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు,అధ్యాపకులు చంద్రమౌళినగర్ మెయిన్ క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేతరామ్, ఐఐటీ కోఆర్డినేటర్ ఆదన్ తదితరులు భారీ కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ర్యాంకర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


18వ ర్యాంకర్ సాయిమనోజ్ఞను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య ప్రభంజనం

గుంటూరు(విద్య),ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జోన్ నుంచి అన్నికేటగిరిల్లో అత్యుత్తమ ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారని వివరించారు. తమ విద్యార్థి ఎన్ హేమంత్ అభిరామ్ 18వ ర్యాంకు, ఎన్ పవన్‌సాయితేజ 102, ఎస్ హర్షవర్ధన్ రెడ్డి 104, వీ సాయిశ్రీరామ్‌సాత్విక్ 130, ఎల్ కార్తికేయ 149, కే అనిల్ కుమార్‌నాయక్ 184, ఎండీ తబిషఅయాన్ 241, ఏ హర్షవర్ధన్ 251, బీ రుద్రతేజ 278, వీ హర్షవర్ధన్‌రెడ్డి 282, జీ సాయిమనోజ్ 377, డీ చరణ్‌సాయిరెడ్డి 402, జీ వైష్ణవి 439, కే జ్యోతిస్వరూప 470, టీ మణికంఠ 638, ఆర్ సాయిపవన్‌రోహిత్ 828, ఆర్ సాయిగోపాల్ నాయక్ 892, డీ రోహిత్ 915, డీ ఎలియాజర్ 916 ర్యాంకులు సాధించారన్నారు. 1000లోపు 19 మంది, 2వేల లోపు 38 మంది, 5వేలలోపు 72 మంది, 10వేలలోపు 210 మంది ర్యాంకులు సాధించినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, డీన్స్ సురేష్, చంద్రశేఖర్, కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ఏజీఎం ఎల్‌టీసీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ అభినందించారు.


ర్యాంకర్లతో ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ తదితరులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పల్నాడు వార్తలు

పరిశుభ్రతే అభివృద్ధికి నాంది

- పల్లె, పట్టణాల్లో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర
- పారిశుధ్య ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో అవగాహన
- ప్రత్యేక వాహనాల్లో ఈ-వ్యర్థాల సేకరణ


మాచర్ల: ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది


సత్తెనపల్లి: తాలూకా సెంటర్‌లో మునిసిపల్ అధికారులు, సిబ్బంది మానవహారం


దాచేపల్లి: మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు, విద్యార్థులు

మాచవరం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండల కేంద్రాలు, పట్టణాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడిచెత్త పారిశుధ్య సిబ్బంది ఇవ్వడంపై అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి శుభ్రపరిచారు. ప్రత్యేకవాహనాల్లో ఈ వ్యర్థాలను సేకరించారు. ప్రధానకూడళ్లలో విద్యార్థులు, సిబ్బందితో మానవహారంగా ప్రతిజ్ఞ చేశారు.

● మాచవరం మండలగ్రామాల్లో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో వెంగళరావు, సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములయ్యారు.

● దాచేపల్లి తహసీల్దారు వైవీ కుటుంబరావు ముత్యాలంపాడులో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్థులు, విద్యార్థులతో ప్రతిజ్ఞచేశారు. సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో రత్నం, ఈవోపీఆర్డీ గుప్తా, సర్పంచ్ చారి పాల్గొన్నారు.

● సత్తెనపల్లిలో మునిసిపల్ కమిషనర్ ఎన్. ఆనంద్‌కుమార్ మునిసిపల్ కార్యాలయం నుంచి తాలూకాసెంటర్ వరకు ర్యాలీ చేశారు. పట్టణంలో ప్రతిరోజు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరిస్తామన్నారు. మునిసిపల్ అధికారులు, సి బ్బంది, డ్వాక్రా మహిళలు, స్వర్ణాంధ్ర, స్వ చ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి పాల్గొన్నారు.

● నకరికల్లులో జరిగిన ర్యాలీలో డీపీ వో ఎం.విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామపంచాయతీ, చౌత్రసెంటర్ వద్ద మా నవహారం నిర్వహించారు. ప్లాస్టిక్ వ స్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేక అధికారి ఝాన్సీరాణి తెలిపారు. ఎం పీడీవో కాశయ్య, ఈవోఆర్‌డీ ప్రసా దు, ఏపీవో జీ ప్రసాదు పాల్గొన్నారు.

● మాచర్లటౌన్: పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు పర్యవేక్షించారు. వాహనం ద్వారా 650 కిలోల వ్యర్థాలను సేకరించారు. శ్రీనివాసమహల్ నుంచి బస్టాండ్ వరకు ఈ-వ్యర్థాల సేకరణ ర్యాలీ జరిపారు.

● దుర్గి: మండలంలోని ముటుకూరులో ఎంపీడీవో శివప్రసాద్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరను పర్యవేక్షించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞచేశారు. సర్పంచ్ డి.చెన్నయ్య, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

● రెంటచింతల: మండలకేంద్రంలో పంచాయతీరాజ్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్రర్యాలీ ఎంపీడీవో సరోజనిదేవి పాల్గొన్నారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శులుపాల్గొన్నారు.

● కారంపూడి: మండలంలో శనివారం అధికారులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, వెలుగు సీసీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

● అచ్చంపేట: అచ్చంపేటలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి సంపద సృష్టి కేంద్రం వరకు స్వచ్ఛాంధ్రర్యాలీ నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఏడీఏ ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీడీవో కే శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు ఆశీర్వాదం పాల్గొన్నారు.

● క్రోసూరు: ఎంపీడీవో జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ నుంచి స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సిరి చందన, పంచాయతీ కార్యదర్శి వెంకయ్య, ఆదినారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి శ్యామ్‌సన్, హెల్త్ సూపర్‌వైజర్ శివుడు, హరిప్రియ, పాతిమా పాల్గొన్నారు.

● అమరావతి: అమరావతిలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గాంధీబొమ్మ సెంటర్‌లో మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రత్యేకాధికారి రాజగోపాల్, ఎంపీపీ ఎం.హనుమంతరావు, ఎంపీడీఓ శివపార్వతి, సర్పంచ్ రాజేశ్వరీ, జాస్తి వీరాంజనేయులు, మండల సమాఖ్య కార్యాలయంలో పీఎం అజయ్ పథకం ద్వారా స్వయం ఉపాధికోసం మంజూరైన రూ.20లక్షల నగదు చెక్కును లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీచేశారు. ఏపీఎం కృష్ణప్రియ, మండలసమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత

పిడుగురాళ్ల, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పిడుగురాళలోని పలు వార్డుల్లో గురజాల ఆర్డీఓ వి.మురళీకృష్ణ పర్యటించారు. సీఐ వెంకట్రావు, కమిషనర్ పి.శ్రీధర్, పలువురు కౌన్సిలర్లు, కూటమినేతలు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. పిడుగురాళ్ల సబ్‌డివిజన్ పరిధిలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్‌శాఖ కృషి చేస్తుందని ఆ శాఖ ఎస్ఈ పి.విజయకుమార్ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో భాగంగా కొండమోడులోని సబ్‌డివిజన్ కార్యాలయంలో వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుని రికార్డులను పరిశీలించారు. పిడుగురాళ్లకి సంబంధించి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నెం.6221702413ను ప్రారంభించారు. కార్యాలయంలో మొక్కలు నాటారు. మాచర్ల డీఈ ఎస్ సింగయ్య, జిల్లా సీనియర్ అకౌంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల ఏడీఈ నాగసురేష్ పాల్గొన్నారు.


పిడుగురాళ్లలో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న పట్టణ సీఐ వెంకట్రావు, కమిషనర్ శ్రీధర్, కౌన్సిలర్లు, కూటమి నేతలు

ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్.. 14 వాహనాలు స్వాధీనం

అచ్చంపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగలు ఇద్దరిని అరెస్టు చేసి, 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అచ్చంపేట సీఐ శ్రీనివాసరావు తెలిపారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెంకి చెందిన యాతం వీరభద్రరరావు, కొండూరునికి చెందిన బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెంలో నివశిస్తున్న చొప్పరపు శ్రీనివాస్‌గా నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ ఇద్దరు దొంగిలించిన 14 మోటారు సైకిళ్లను మండలంలోని కొండూరులోని శ్రీనివాస్ ఇంటి వద్ద దాచి పెట్టారు. అచ్చంపేట పరిసరాల్లో ఇద్దరినీ శనివారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు.

రాజధాని గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి అభివృద్ధి ● సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు



వెంకటపాలెం రైతులతో మాట్లాడుతున్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

తుళ్లూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అమరావతిలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని, గ్రామాల్లో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఆర్డీఏ పనిచేస్తుందని అన్నారు. శనివారం రాజధాని ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో స్వర్ణాంధ్ర -2047 సంకల్పంలో భాగంగా వెలగపూడిలో పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో పాల్గొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమం ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం అనే థీమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలను ఎంపిక చేసిందన్నారు. దీనిలో భాగంగానే రాజధాని గ్రామాల్లో తడి చెత్త, పొడిచెత్త సేకరణ, చెత్తను డంప్ చేస్తున్న విధానం గురించి గ్రామస్తులకు వివరించారు. సిటీస్ ప్రాజెక్ట్ కింద అమరావతిలో నిర్మించిన భవనాలను ముఖ్యమంత్రి చేతులు మీదగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, అందులో భాగంగా నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సిటీస్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు, ఈ-హెల్త్ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు ప్రారంభమయ్యేలా చూసుకోవాలన్నారు. అలాగే వీటిలో పనిచేసే సిబ్బంది నియామకాలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి ఆయా పనులు చేపట్టిన నిర్మాణ సంస్థల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మే 2న ప్రధాని పర్యటనకు సంబంధించిన సన్నాహాలను పరిశీలించారు. మందడంలోని టిడ్కో గృహ సముదాయాలు, మల్కాపురం, రాయపూడి, తుళ్లూరు ప్రాంతాలను సందర్శించారు. అలాగే అమరావతిలో జరుగుతున్న నిర్మాణపనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం రైతులు, అధికారులతో కలిసి రాజధాని అభివృద్ధి పనుల పురోగతి, గ్రామస్తులు వెల్లడించిన పలు సమస్యలపై చర్చించారు. అమరావతి అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సీఆర్డీఏ లోని వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, రైతులు, రాజధాని ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్అండ్‌టీ సంస్థకు ఎల్‌వోఏ అందజేత



ఎల్అండ్‌టీ సంస్థ ప్రతినిధులకు ఎల్‌వోఏ అందజేస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని నిర్మాణంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో శాసనసభ భవన నిర్మాణ పనులను దక్కించుకున్న ఎల్ అండ్ టీ సంస్థకు శనివారం నగరంలోని ప్రధాన కార్యాలయంలో సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు లెటర్ ఆఫ్ అవార్డు(ఎల్వోఏ) అందజేశారు. ఎల్ అండ్ టీ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.మణికందన్, ప్రాజెక్టు మేనేజర్ ఎల్.ప్రభాకర్ ఎల్వోయేను అందుకున్నారు. అమరావతిలో నిర్మిస్తున్న శాసన సభ భవనానికి సంబంధించి రూ.617.33 కోట్ల విలువ చేసే పనులకు ఎల్ అండ్ టీ సంస్థ ఎల్1గా నిలిచింది. ఈఎన్‌సీ ఆర్.గోపాలకృష్ణ రెడ్డి, సీఆర్డీఏ హౌసింగ్- బిల్డింగ్స్ విభాగ చీఫ్ ఇంజినీర్ జీవీ పళ్లంరాజు పాల్గొన్నారు.

ప్రజా సంరక్షణకు ధైర్యంగా

విధులు నిర్వహించాలి

మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

పోక్సో, సైబర్ నేరాలు, సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక దృష్టి

రేంజ్ సమీక్షలో పోలీసులకు హోంమంత్రి వంగలపూడి అనిత సూచనలు

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా రక్షణకు ధైర్యంగా విధులు నిర్వహించాలని హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రేంజ్ నేర సమీక్ష నిర్వహించారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగిన ఈ నేర సమీక్షకు గుంటూరు రేంజ్ పరిధిలోని ఆయా జిల్లాల ఎస్పీలు సతీష్‌కుమార్ (గుంటూరు), తుషార్‌డూడీ (బాపట్ల), కె శ్రీనివాసరావు (పల్నాడు), ఏఆర్ దామోదర్(ప్రకాశం), అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు. అనారోగ్య కారణాలతో



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న హోం మంత్రి అనిత

నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ సమావేశానికి రాలేదు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, సైబర్ నేరాలు, రౌడీషీటర్‌ల ఆగడాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నివారణ తదితర అంశాలపై హోంమంత్రి అనిత అధికారులకు దిశానిర్దేశం. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మహిళా సహాయత కేంద్రాలను ఏర్పాటు చేసి, సఖీ వన్ స్టాప్ కేంద్రాలను బలపరచి, మహిళల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్, రీహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హోం మంత్రి తెలిపారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో అంతర్గత సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలకు సంబంధించి కేసుల దర్యాప్తులో పురోగతి, నేరాల నియంత్రణకు అవలంబిస్తున్న విధివిధానాలపై సమీక్షించారు. పల్నాడులోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో భరోసా కల్పించేందుకు చర్యలు : పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ "మీతో - మేము" అనే కార్యక్రమాన్ని చేపట్టి దాని ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా "డిజిటల్ భారీ కేడింగ్" అనే విధానంతో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వాహనాల వివరాలను సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ కొన్ని ఫ్యాక్షన్ గొడవలు ఉన్న గ్రామాల్లో బాధితులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పర్యటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఇందుకు గాను 40 గ్రామాల్లో ఫ్యాక్షన్ మాలాలు ఉన్నట్లు గుర్తించి ముందు జాగ్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి: తుషార్ డూడీ, బాపట్ల ఎస్పీ

సైబర్ నేరాల ఛేదనలో బాపట్ల జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నాం. డిజిటల్ అరెస్టులో బాధితులకు న్యాయం చేశాం. సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్ వినియోగం ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాం. ఇందుకు స్థానిక యువకులకు శిక్షణ ఇస్తున్నాం. సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి: సతీష్‌కుమార్, గుంటూరు ఎస్పీ

చిన్నారులపై నేరాలకు సంబంధించి ప్రత్యేకమైన దృష్టి సారించాం. ఎక్కువ నేరాలు నమోదవుతున్న పోలీస్ స్టేషన్‌లలో ప్రణాళికతో విజిబుల్ పోలీసింగ్, గస్తీ నిర్వహణను బలోపేతం చేస్తున్నాం. వారధి (పల్లె నిద్ర) కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. మహిళా ...మీ కోసమనే కార్యక్రమం ద్వారా రాత్రిళ్లు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళల రక్షణకు కృషి చేస్తున్నాం. పలు కీలక కేసులను ఛేదించాం.

మహిళలపై నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: దామోదర్, ప్రకాశం ఎస్పీ

మహిళలపై నేరాల నియంత్రణకు పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. వాటిలో మహిళా పోలీసులను, పాఠశాల ఉపాధ్యాయులను భాగస్వాములు చేస్తున్నాం. మహిళ స్వీయ రక్షణ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నాం. పోలీస్ కుటుంబాల సంక్షేమం దృష్ట్యా మెడికల్ క్యాంపులు ప్రత్యేకంగా మహిళల కోసం నిర్వహిస్తున్నాం. ఉమెన్ హెల్ప్ డెస్క్, శక్తి టీంల ద్వారా మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాం. డ్రోన్ కెమెరాల సాయంతో జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేశాం.

శ్రీబగళాముఖి సేవలో విజిలెన్స్ ఈడీ

పిట్టలవానిపాలెం,ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి దేవస్థానానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎల్.వి.రమణమూర్తి సతీసమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ఈసందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత చందోలు శాస్త్రి స్వగృహానికి



విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రమణమూర్తి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి

ఆయన వెళ్లారు. దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేసి ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసినట్లు నరసింహమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్, రామేశ్వరంలకు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా సికింద్రాబాద్, రామేశ్వరంలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు. 07695 సికింద్రాబాద్- రామేశ్వరం ప్రత్యేక రైలు ఈనెల 23, 30(బుధవారం) తేదీల్లో రాత్రి 9.10కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.50కి గుంటూరు, గురువారం అర్ధరాత్రి దాటాక 12.16కి రామేశ్వరం చేరుకొం టుంది. నంబరు. 07696 రామేశ్వరం-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 25, మే 2న ప్రతీ శుక్రవారం ఉదయం 9.10కి బయలుదేరి శనివారం వేకువజామున 5.10కి గుం టూరు, 5.54కి సత్తెనపల్లి, మధ్యాహ్నం 12.50కి సికింద్రాబాద్ చేరుకొంటుందన్నారు. ఈ రై లు గత వారం వరకు రామనాథపురం వరకే ప్రయాణిస్తున్నదని, ఇటీవలే ప్రధాని మోదీ రామేశ్వరంకు రైలు వంతెన ప్రారంభించినందున గతంలో వలే అక్కడికి పొడిగించడం జరిగిందన్నారు.

టన్ను ఇసుక రూ. 215 మాత్రమే

● లింగాయపాలెం స్టాక్ పాయింట్‌లో పొందవచ్చు

● మైనింగ్ ఇన్‌చార్జి అధికారి వీ నాగిని

గుంటూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో నుంచి వెలికి తీసిన ఇసుకని లింగాయపాలెం స్టాక్ పాయింట్‌కు తరలించడం జరిగిందని జిల్లా మైనింగ్ ఇన్‌ఛార్జ్ అధికారి వీ నాగిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణాలకు ఇసుక అవసరమైన ప్రజలు ఆ స్టాక్‌పాయింట్‌కు వెళ్లి నాణ్యమైన ఇసుకని పొందవచ్చని సూచించారు. టన్నుకు రూ. 215 ఇసుక ఎక్స్‌కవేషన్, లోడింగ్ ఛార్జీలు చెల్లించి తీసుకెళ్ల వచ్చన్నారు. గుంటూరు జిల్లా వినియోగదారులు మాత్రమే ఏపీ శ్యాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఇసుకని పొందవచ్చని తెలిపారు.

సందేశాత్మకంగా నాటికలు

● కళాకారులకు జ్ఞాపికలు అందజేసిన ఎమ్మెల్యే బూర్ల ● రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారికి పురస్కారం



జనరల్ భోగి నాటికలోని సన్నివేశం



నటులకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పెదనందిపాడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి సౌజన్యంతో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వరగానిలో పోపూరి ఝాన్సీ లక్ష్మి కళాప్రాంగణంలో రెండో రోజు శనివారం రాత్రి కూడా నాటిక పోటీలు కొనసాగాయి. రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఓడలో, విమానంలో ప్రయాణం చేయని వారు కూడా రైలులో ప్రయాణం చేస్తారని, ప్రయాణంలో ప్రాణాలు కోల్పోతే వారికి మద్దతుగా నిలుద్దామని తెలియచేస్తూ శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి జనరల్ బోగీలు అనే నాటిక కళాభిమానులను అలరించింది. వృద్ధాప్యం తల్లిదండ్రులకు మలిదశలోనే బాల్యం అవుతుందని తెలియచేస్తూ సౌజన్య కళాస్రవంతి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిక ఆకట్టుకుంది. నాగరికత సృష్టించిన గజిబిజి గందరగోళంలో చిక్కుకుపోయిన కోడలు తనని రక్షించి బంధాల విలువలను తెలియచేసిన అత్త, కాలం ఋతువులో భద్రంగా ఉన్నట్లే మనిషి బంధాల మధ్య హాయిగా రక్షణతో ఉంటుందని తెలియచేస్తూ కళానికేతన్, వీరన్నపాలెం వారి ఋతువులేని కాలం నాటిక ప్రజలను అలరించింది. తల్లి తనకు పుట్టబోయే బిడ్డ అన్నదాతను చేస్తానని తెలియచేస్తూ మద్దుకూరి ఆర్ట్స్ చిలకలూరిపేట వారు మా ఇంట్లో మహాభారతం నాటిక ప్రేక్షకుల కళ్లలో కన్నీరు తెచ్చే విధంగా సాగింది. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కళకారులకు జ్ఞాపికలు అందజేశారు. రంగస్థల నటీమణి మోపర్తి రత్నకుమారికి మహిళా చైతన్య పురస్కారం అందచేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా నుసుము నాగభూషణం, మానాపురం సత్యనారాయణ, కూచి రామాంజనేయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర నాటిక కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని ప్రసాదు, ఆంధ్రప్రదేశ్ నాటిక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, నాటక పరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు, వేదిక ఛైర్మన్ ముత్తవరపు సురేష్‌బాబు, కళాపరిషత్ గౌరవాధ్యక్షులు, అధ్యక్ష కార్యదర్శులు ముద్దన రాఘవయ్య, పోపూరి నాగేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, చెన్నుపాటి శివనాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, జరుగుల రామారావు, పోపూరి శివరామప్రసాద్, చెన్నుపాటి సురేంద్రనాథ్, బండారు రాంబాబు, కొల్లిపర ఉమ, పెంట్యాల శ్రీధర్, జంపని హనుమంతరావు, గొల్లపూడి శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అకుంఠిత దీక్షతో అత్యుత్తమ ర్యాంకులు

● జేఈఈ మెయిన్స్ ర్యాంకర్స్ మనోగతం

అది జాతీయస్థాయిలో జరిగే ప్రవేశ పరీక్ష.. లక్షల మంది విద్యార్థులు హాజరవుతారు. అర మార్కు తేడాతో ర్యాంకు లక్షల్లోకి వెళ్లిపోతుంది. అకుంఠిత దీక్ష, పట్టుదల, ప్రణాళికతో జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరీల్లో ర్యాంకులు సాధించిన కొంతమంది విద్యార్థులను ఆంధ్రజ్యోతి పలకరించింది. ఆ విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే..

-గుంటూరు(విద్య), ఆంధ్రజ్యోతి

ఐఐటీలో ఈసీఈ సీటు లక్ష్యం: గుత్తికొండ సాయిమనోజ్ఞ

జేఈఈ అడ్వాన్స్‌లో మెరుగైన ర్యాంకు సాధించి, అత్యుత్తమ ఐఐటీలో ఈసీఈలో సీటు సాధించడమే లక్ష్యమని ఓపెన్ క్యాటగిరిలో 18వ ర్యాంకర్ సాయిమనోజ్ఞ వెల్లడించింది. ఒక ప్రణాళిక ప్రకారం రోజుకు 12 గంటలకు పైగా చదివి పరీక్షకు సిద్ధం అయినట్లు తెలిపింది. కళాశాల అధ్యాపకులు ఇచ్చిన మార్గదర్శకాలు పాటిస్తూ లక్ష్యం కోసం కృషి చేసినట్లు తెలిపారు. పదవ తరగతిలో 588, ఇంటర్‌లో 987 మార్కులు సాధించినట్లు వెల్లడించింది. ఆమె తల్లి పద్మజ ప్రైవేటు ఆస్పత్రిలో ఏవోగా పనిచేస్తుండగా, తండ్రి ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



బాంబే ఐఐటీలో సీటు సాధిస్తా: సాయి షణ్ముఖరెడ్డి

జేఈఈ అడ్వాన్స్ ద్వారా ఐఐటీ బాంబేలో సీఎస్ఈలో సీటు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని జేఈఈ మెయిన్స్‌లో ఓపెన్ కేటగిరిలో 52వ ర్యాంకు సాధించిన కె.సాయి షణ్ముఖరెడ్డి తెలిపారు. ఒత్తిడిని అధిగమించి జేఈఈ కోసం ప్రతిరోజు సగటున 14 గంటలు చదివినట్లు వెల్లడించాడు. కళాశాలలో నిర్వహించిన వారాంతపు, గ్రాండ్ టెస్టులు తప్పులు సరిదిద్దుకోవడానికి ఉపయోగ పడినట్లు చెప్పుకొచ్చాడు. అతని తండ్రి శ్రీనివాసరెడ్డి ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తుండగా, తల్లి లక్ష్మీ నరసమ్మ గృహిణి.



తప్పుల్ని సరిచేసుకుంటూ: సుభాష్

వీక్లీ గ్రాండ్ టెస్టుల్లో వచ్చిన మార్కులను బేరీజు వేసుకుంటూ జేఈఈకి సన్నద్ధమయినట్లు రిజర్వేషన్ కేటగిరిలో జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు సాధించిన దారా సుభాష్ వెల్లడించాడు. పరీక్ష రాసే సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించాలని సూచిస్తున్నాడు. పది తరగతిలో 575, ఇంటర్‌లో 977 మార్కులు సాధించినట్లు చెప్పుకొచ్చాడు. ఐఐటీ మద్రాసులో సీఎస్ఈలో సీటు సాధించడమే లక్ష్యమని అంటున్నాడు.



అధ్యాపకుల ప్రణాళిక కీలకం: లక్ష్మీనారాయణ

పరీక్ష కోసం కళాశాలలో అధ్యాపకులు ఇచ్చే ప్రణాళిక ఎంతో కీలకమని జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 11వ ర్యాంకు సాధించిన పాతూరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పరీక్షకు ముందు జరిగే గ్రాండ్ టెస్టులు అత్యంత కీలకమని చెప్పాడు. ప్రతిరోజు సగటున 12గంటలకుపైగా పరీక్ష కోసం సిద్ధం అయ్యానని, అడ్వాన్స్‌లో ర్యాంకు సాధించి ఐఐటీ మద్రాసులో సీఎస్ఈలో సీటు సాధించాలనే సంకల్పంతో ఉన్నట్లు వివరించాడు. పదో తరగతిలో 575, ఇంటర్‌లో 985 మార్కులు వచ్చాయని చెప్పాడు.



ఒత్తిడిని అధిగమిస్తే మెరుగైన ఫలితాలు: యశ్వంత్

జేఈఈ కోసం సిద్ధం అయ్యేవారికి ఒత్తిడి ఉంటుందని, సబ్జెక్టులపై సంపూర్ణ అవగాహన ఉంటే దీనిని అధిగమించవచ్చని జాతీయ స్థాయిలో రిజర్వేషన్ కేటగిరిలో 13 వర్యాంకు సాధించిన కానేటి యశ్వంత్ పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి సబ్జెక్టులపై అవగాహన అవసరమని, అప్పుడే మంచి స్కోరింగ్ వస్తుందన్నారు. పదిలో 583, ఇంటర్‌లో 970 మార్కులు సాధించినట్లు యశ్వంత్ వెల్లడించారు.




నిరంతర అధ్యయనం అవసరం: హేమంత్

జేఈఈ కోసం నిరంతరం సబ్జెక్టులపై అధ్యయనం అవసరమని ఇడబ్ల్యూఎస్ కేటగిరిలో 18వ ర్యాంకు సాధించిన నంబూరి హేమంత్ అభిరామ్ తెలిపారు. తమ కళాశాలలో అధ్యాపకులు ఇచ్చిన కరిక్యూలమ్ జేఈఈకి ఉపయోగ పడిందని చెప్పారు. డేస్కాలర్‌గా ఉంటూ కళాశాలలో ప్రతి రోజు 10 గంటలకుపైగా పరీక్షకు సిద్ధం అయ్యానని, ఇంటి వద్ద కూడా ఉదయం సాయంత్రం సబ్జెక్టుల్ని అధ్యయనం చేసినట్లు వివరించాడు. అడ్వాన్స్ లో ర్యాంకు సాధించి బాంబే ఐఐటీలో సీఎస్ఈలో సీటు సాధించడమే లక్ష్యమని చెప్పుకొచ్చాడు.







సబ్ జైలును సందర్శించిన న్యాయాధికారి

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రత్యేక ఉపకారాగారాన్ని శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి టి.ప్రవళిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలు ఉచిత న్యాయ సహాయం పొందే విధివిధానాలను వివరించారు. సుదీర్ఘకాలం బెయిల్ లభించకుండా ఉన్న రిమాండ్ ఖైదీల వివరాలను సేకరించారు. బెయిల్ లభించి జామీను దారులను పెట్టుకునే స్తోమత లేని వారి వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఆహారం, వైద్యం, పారిశుధ్యం, ఫోన్ సౌకర్యం వారిని అడిగి తెలుసుకున్నారు. రోజువారి జీవితంలో అవసరమయ్యే అనేక చట్టాలను వివరించారు. చట్టపరంగా ప్రభుత్వం రిమాండ్ ఖైదీలకు ఏర్పాటుచేసిన పలు సంక్షేమ పథకాలను కార్యక్రమాలను వివరించారు. ఫిర్యాదుల పెట్టిను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరిం టెండెంట్ రవికుమార్ యాదవ్, ప్యానల్ న్యాయవాది, సిబ్బంది పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్షలు

బొల్లాపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఏపీ మోడల్ స్కూల్ నందు ఈనెల 27వ తేదీ సోమవారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి శనివారం తెలిపారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు 9 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి హాజరవ్వాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర స్థల సర్వే

రొంపిచర్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొనకంచి వారిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు ఇచ్చిన స్థలాన్ని శనివారం సర్వే చేశారు. గతంలో ఒక అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మించి ఉంది. రెండో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

23న మండల సమావేశం

నూజెండ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పీ ఉమాదేవి శనివారం తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం జరిగే సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అగ్నిప్రమాదం

వినుకొండటౌన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న చెట్లకు నిప్పంటుకోవడంతో శనివారం మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించడంతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు వహించాలని, వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు
- ఈ వేస్ట్‌పై అవగాహన ర్యాలీలు, సేకరణ

వినుకొండ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీతో పాటు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిలు పాల్గొని ప్లాస్టిక్ వినియోగంపై కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

ఈ-చెక్ థీమ్‌తో స్వచ్ఛాంధ్రా - స్వచ్ఛ దివస్

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛాంధ్రా - స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ- చెక్ థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గాంధీ పార్క్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. ఇండ్లలో, కార్యాలయాల్లో, ప్రైవేటు సంస్థల్లో, ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియోలు, మొబైల్ ఫోన్లు, సీడీ ప్లేయర్లు, వాషింగ్ మెషిన్లు, మైక్రో ఓవెన్లు, ఫ్యాన్లు మొదలైన వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై అవగాహన ప్రదర్శనను అధికారులు ఏర్పాటు చేశారు. మెప్మా, మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను, ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణకు సంబంధించిన ప్రదర్శనను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.



ఈ - వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే చదలవాడ అదవిందబాబు

24 గంటల్లో సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలతో కలిసి శుభ్రత, స్వచ్ఛత, ఆవశ్యకత ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ఆయన వారి సమక్షంలోనే మున్సిపల్ యంత్రాంగాన్ని ప్రశ్నించారు. 24 గంటల్లో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి ఎన్ఆర్‌టీ కూడలి వరకు జరిగిన ర్యాలీ అనంతరం ఆయన ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు.



స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లలో స్వచ్ఛాంధ్ర

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంతో పాటు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాల్లో, సర్కిల్ కార్యాలయాల్లో, శనివారం స్వచ్ఛాంధ్ర.. స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీతో పాటు, ఏఆర్‌డీఎస్ గాంధీరెడ్డి, వెల్ఫేర్ ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

రెండుపళ్ల విభాగంలో విజేత హుజూర్ నగర్, బయ్యవరం



నాలుగు పళ్ళు విభాగంలో పోటీపడుతున్న ఎడ్లు

వినుకొండటౌన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మదమంచి పాడు తిరుణాల సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో శుక్ర వారం రాత్రి జరిగిన రెండు పళ్ల విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్‌కు చెందిన ములకపల్లి సురేష్ సంధ్య, పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం, బయ్యవరం గ్రామానికి చెందిన కడియం మణికంఠం చెందిన ఎడ్లు 4225.8 అంగుళాలు లాగి మొదటి బహుమతి, పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన ఉన్నం రవిచంద్రకు చెందిన ఎడ్లు రెండో బహుమతి, ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకివీడుకు చెందిన బచ్చి విజయ లక్ష్మికి చెందిన ఎడ్లు మూడో బహుమతి, ప్రకాశం జిల్లా, గిద్దలూ రు మండలం, బురుజుపల్లి గ్రామా నికి చెందిన ఎడ్లు నాలుగో బహు మతి గెలుపొందారు. మొత్తం 23 జతలు పోటీల్లో పాల్గొనగా వరుసగా 10 బహుమతులు విజేత లకు నిర్వాహకులు అందజేశారు.

నాలుగు పళ్ల విభాగంలో..

పల్లె పండుగ సందర్భంగా రెండో రోజు నిర్వహించిన నాలుగు పళ్ల ఎడ్ల పోటీల్లో మొత్తం 10 జతలు పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. రెండు పళ్ల విభాగంలో విజేతలకు రామినేని ఆంజనేయులు, చప్పిడి వీరాంజనేయులు, కూచిపూడి చిన్న వెంకటేశ్వర్లు, మక్కెన మహేష్, జిల్లేళమూడి ఆంజనేయులు, గుమ్మా గోవిందు, మక్కెన రోశయ్య, నాగులపాటి యలమంద, శ్రీనివాసరావులు, వజ్రాల చిన్న అంజిరెడ్డి, అందుకూరి చిన్న పున్నయ్యలు బహుమతి నగదు విరాళం చేశారు.

ఉపాధి పనులపై అవగాహన

బొల్లాపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పమిడిపాడు గ్రామ పంచాయతీ నందు శనివారం హార్టికల్చర్, ఉపాధి హామీ పనులపై పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ షణ్ముఖ్‌కుమార్, అదనపు కమిషనర్ జీ ప్రసాదు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గ్రామంలోని ఉపాధి హామీ వేతనదారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం కానీ సాయంత్రం వేళ కానీ వారికి అనుకూలంగా ఉన్న సమయంలో ఉపాధి పనులను చేసుకోవచ్చన్నారు.

కాలువ మరమ్మతు పనుల పరిశీలన

నూజెండ్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జమ్మలమడక మేజరు మరమ్మతు పనులను ఎన్ఎస్‌పీ డీఈ వెంకట నారాయణ శనివారం పరిశీలించారు. చివరి భూములకు సాగు నీరు సక్రమంగా అందించటం, రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా కాలువ కట్టలపై చెట్లు తీయించి రహదారులు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ములకలూరు డీసీ చైర్మన్ నక్కా బుల్లీశ్వర రెడ్డి, జేఈ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూలుకు పుస్తకాలు, విద్యాసామగ్రి

చిలకలూరిపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక పండరీపురం కృష్ణనగర్ 3వ లైన్‌లో ఉన్న సీహెచ్‌వీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హ్యాపీ స్కూలు కార్యక్రమంలో భాగంగా శనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారు రూ.8 వేలు విలువ చేసే పుస్తకాలు, విద్యాసామగ్రి, స్వీట్ బాక్సులు అందచేశారు.

ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తన ధ్యేయంగా, 5కోట్ల ఆంధ్రుల సంక్షేమం, సంతోషమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వాన్ని విజన్-2047 దిశగా పరుగులు తీయిస్తున్న విజనరీ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

గన్నమనేని వెంకయ్య విగ్రహావిష్కరణ

వినుకొండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెన్నెల సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలువ కట్ట వద్ద టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గన్నమనేని వెంకయ్య విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆవి ష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నమనేని వెంకయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిబద్ధత, కార్యదీక్ష అందరికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో కూట మి నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, లెనిన్‌కుమార్, నాగశ్రీను రాయల్, సైదారావు, రామకోటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గన్నమనేని వెంకయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ లావు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ తదితరులు

దార్ల బుచ్చిబాబు దంపతులకు పౌర సన్మానం

చిలకలూరిపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాష విశిష్ట పురస్కార గ్రహీత డాక్టర్ దార్ల బుజ్జిబాబుకు పార్వతీపురంలోని సాహితీలహరి వారి బాల సాహిత్య ఉగాది జాతీయ పురస్కారం లభించింది. బాల సాహిత్య భూషణ్ బిరుదు ప్రదానం చేశారు. ఇటీవల మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులమీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి(గార్డ్స్) ఆధ్వర్యంలో స్థానిక చౌత్ర సెంటర్లో ఉన్న వాసవీ మందిరంలో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఇంజనీర్, కళాకారులు ఏవీ శివయ్య అధ్యక్షత వహించగా పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని బుజ్జిబాబు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎక్సైజ్ సీఐ గోరంట్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం రాధాకృష్ణ, బీజేపీ నాయకులు డీ.పుల్లయ్య, పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బొప్పూడిలో వైభవంగా బాజీ బాబా దర్గా ఉరుసు

చిలకలూరిపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొప్పూడిలో సయ్యద్ బాజీ బాబా 42వ గంధ మహోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. దర్గా కమిటీ, గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వేరువేరుగా ఉత్సవానికి అతిథులుగా హాజరయ్యారు. గంధ మహోత్సవంలో పాల్గొని బాబా వారికి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. బాజీబాబా దర్గా ఉరుసు మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బొప్పూడి సర్పంచ్ అప్పాపురం రమేష్, అమీర్ జాని, రబ్బానీ, అప్పాపురం వలి, దర్గా కమిటీ వారు పాల్గొన్నారు.

మే10న జాతీయ లోక్ అదాలత్

చిలకలూరిపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే10న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ జడ్జి కే నరేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ఈ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భరణం, చెక్ బౌన్స్, ముందస్తు రాజీ కేసులు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. పట్టణ పరిధిలోని రెండు న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.